నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, నవంబర్ 20 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ రాధా నగర్ ఫీడర్, 11 కేవీ ఒయాసిస్ స్కూల్ ఫీడర్, 11 కేవీ నారాయణమ్మ కాలేజ్ ఫీడర్ ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు..

రాధానగర్, మహాప్రస్థానం, జేఆర్సీ ఫంక్షన్ హాల్, రాయదుర్గం ఓల్డ్ అవుట్ పోస్ట్, సాయినగర్, ఒయాసిస్ స్కూల్ తదితర ప్రాంతాలు

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

పాల్కన్ వ్యాలీ, లక్ష్మీనగర్, మధుర హిల్స్, షేక్‌పేట్ కల్లుకంపౌండ్, నారాయణమ్మ కాలేజ్, అంబేద్కర్‌నగర్ ప్రాంతాలు

సాగు భూమిని కాపాడండి

బలహీన వర్గాలకు చెందిన రైతు భూమిని ఆక్రమించిన ఇండియా సిమెంట్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని రైతుకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు.

- తెలుగు యూనివర్సిటీ

పనుల పరిశీలన

గోషామహల్ నియోజక వర్గ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్ బుధవారం గౌలి గూడలో జీహెచ్ఎంసీ సిబ్బందితో గుంతలు పడిన రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులను చేయించి పరిశీలించారు.

- సుల్తాన్‌బజార్

వైభవంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన

పునఃప్రతిష్ఠించిన బొడ్రాయి

అంబర్‌పేట, నవంబర్ 20 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట బొడ్రాయి(నాభిశిల) పునఃప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. యంత్ర ప్రతిష్ఠ తదుపరి మహాశీతలదేవి యంత్ర ప్రతిష్ఠ, బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్ఠ, రెండు పోతరాజుల ప్రతిష్ఠ నిర్వహించారు. పూర్ణాహుతి, హారతి, మంత్రపుష్పం, కలశ ఉద్వాసన, తీర్థ ప్రసాద వితరణ జరిగింది. భక్తులకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, కార్పొరేటర్లు బి.పద్మవెంకట రెడ్డి, ఈ.విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతిడీపీరెడ్డి, పి.నారాయణ స్వామి, బి.వెంకటరెడ్డి లు హాజరయ్యారు. కార్యక్రమంలో అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహన కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, చీఫ్ అడ్వయిజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్‌గౌడ్, అంబర్‌పేట బొడ్రాయి పునఃనిర్మాణ కమిటి కన్వీనర్ సి.శ్రీనివాస్‌ముదిరాజ్, కమిటీ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్‌గౌడ్, డి.జగన్, పి.మహేందర్‌గౌడ్, కెంచె చంద్రశేఖర్, కోటం అనిల్, ఆర్.సుధాకర్, ఏడెల్లి అజయ్‌కుమార్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, జె.సత్తిబాబు, పి.వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక నాయకులు

వీరప్పయాదవ్ సేవలు చిరస్మరణీయం

వీరప్పయాదవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నందకిశోర్ యాదవ్,డాక్టర్ గౌతంరావు, పాండుయాదవ్

కాచిగూడ,నవంబర్ 20: స్వాతంత్ర్య సమరయోధుడు, యాదవరత్న చిట్టబోయిన వీరప్పయాదవ్ సేవలు చిరస్మరణీయం అని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి చిట్టబోయిన నందకిశోర్ యాదవ్ అన్నారు. వీరప్పయాదవ్ 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నందకిశోర్ యాదవ్, పాండుయాదవ్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావుతో పాటు కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నందకిశోర్‌యాదవ్ మాట్లాడుతూ .. వీరప్పయాదవ్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. చెప్పల్‌బజార్‌లో పేదలకు దుప్పట్లు, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. వీరప్ప యాదవ్ చేసిన సేవలను స్మరిస్తూ ప్రజాసంఘాలు, యాదవ సంఘ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎక్కాల కన్నా, ఎస్.శ్రీనివాస్‌యాదవ్, చిట్టి శ్రీధర్, సురేశ్‌యాదవ్, శ్రీశైలం, నిరంజన్, లడ్డూ యాదవ్, కిషన్ యాదవ్, శైలెందర్ పాల్గొన్నారు.

నిబంధనలను పాటించని ముగ్గురికి జైలు

సుల్తాన్‌బజార్ : నియమ నిబంధనలను పాటించని ముగ్గురిపై న్యా యస్థానం రెండు రోజుల జైలు శిక్ష , జరి మానా విధించిన ఘటన బుధవారం సు ల్తాన్‌బజార్ పీఎస్ పరిధిలో చోటు చే సుకున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసా చారి తె లిపిన వివరాల ప్రకారం.. హనుమాన్ టే క్డీ ప్రాంతానికి చెందిన అలోక్ కుమార్, రం జిత్‌కుమార్, ఆకాశ్ ఈ నెల 15న నియమ నిబంధనలను గాలికి వదిలి తెల్లవారు జామున 3 గంటల 23 నిమిషాల వరకు 24/7 జొమాటో షాప్‌ను తెరిచి ఉంచినందుకు గాను ఎస్ఐ శ్వేత అరెస్టు చేసి న్యాయ స్థానం ముందు హాజరు పరిచారు. మూడవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒకొక్కరికి రూ.50 ల జరిమానాను విధించారని ఆయన వివరించారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం నరేంద్రనగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడ కరెంటు స్తంభం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తేగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్కామని హామీ ఇచ్చారు.

- గోల్నాక

పీపీ అధ్యక్షుడిగా అల్లూరి ఏకగ్రీవం

-ప్రధాన కార్యదర్శిగా శ్రీవాణి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ క్యాడర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంక్షేమ, అభివృద్ధి సంఘానికి 19న జరిగిన ఎన్నికల్లో నాంపల్లి కోర్టుకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ అల్లూరి రామ్‌రెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కందుగుల శ్రీవాణి విజయం సాధించారు. సంఘంలో 182 మంది సభ్యులుండగా.. వందశాతం తమ ఓటు హక్కును వినియోగించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు. నూతన అధ్యక్షుడు రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. సభ్యుల నమ్మకానికి అనుగుణంగా, వారి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తొలిసారిగా తమ ఓటు హక్కును ఆన్‌లైన్ ద్వారా వినియోగించుకున్నారు ఎన్నికల అధికారుల కమిటీ ఆధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఫలితాలను వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా పి.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా కె.శంకర్, రాఘవేంద్ర (కోశాధికారి), మహిళా ప్రతినిధులు ఎన్.దుర్గాబాయి, సునీత ఎన్నికయ్యారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మమాతృసంఘం ఉపాధ్యక్షుడిగా భాస్కరాచారి

రవీంద్రభారతి, నవంబర్ 20 : తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ఉపాధ్యక్షుడిగా హైదరాబాద్ జిల్లా నాయకులు నాగారం భాస్కరరాచారిని నియమించారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, గౌరవాధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లెటి కృష్ణ మాచార్య,కోశాధికారి నాగిఘణి రవీంద్రచారి నియమించి భాస్కరాచారికి నియామక పత్రం అందజేశారు. వేములవాడ మదన్‌మోహన్ మాట్లాడుతూ.. భాస్కరాచారి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని తెలిపారు. భాస్కరాచారి మాట్లాడుతూ.. సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, గౌర వాధ్యక్షుడు లాలుకోట వెంకటచారి, చొల్లెటి కృష్ణమాచార్యుల, రవీంద్రచారిలకు కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల సహకార సంఘం రజతోత్సవాలు

మాట్లాడుతున్న న్యాయవాదుల సహకార సంఘం అధ్యక్షుడు పి.శ్రీనాథ్.

నాంపల్లి కోర్టులు, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : న్యాయవాదుల సహకార సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ హోటల్లో రజతోత్సవాలను జరుపుకున్నారు. సంఘం అధ్యక్షుడు పి.శ్రీనాథ్ మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమానికి పాటుపడుతూ వారికి ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఉప్పల్ భగాయత్‌లోని సంఘం స్థలంలో కన్వెన్షన్ హాలు, ఆర్బిట్రేషన్ గదులు, స్పోర్ట్ అరేనా నిర్మించాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. మాజీ డైరెక్టర్లు, ప్రస్తుత డైరెక్టర్లను సన్మానించడం ఆనందదాయకమని తెలిపారు. వ్యవస్థాపక డైరెక్టర్లు ఏం.దుష్యంత్ రెడ్డి, బి.శంకర్, జి.రామిరెడ్డి. సునీల్‌ను, పూర్వ డైరెక్టర్లు జి.ఎస్.ప్రకాశ్‌రావు, జగత్‌పాల్‌రెడ్డి, కొండూరు వినోద్‌కుమార్, అమర్నాథ్, జలకం కిశోర్, రాజేశ్వరరావు, కృష్ణ బాబు, గోపాల్‌సింగ్, ప్రస్తుత డైరెక్టర్లు టి.శ్రీధర్, ఎం.ప్రవీణ్, పాలిశెట్టి రవి, ఏ.మహేశ్వర్, గిరి, సి.కృష్ణ, ఏ.అనిల్, బి.శాయిరెడ్డిను సన్మానించారు.

బాలరత్న అవార్డులు ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 20 : కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెహ్రూ జయంతిని సందర్భంగా సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ప్రాంగణంలో జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమంలో బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సాహితీవేత్తలు ఆచార్య టి. గౌరీశంకర్, శశిభాల,కమల డ్యాన్సు అకాడమీ డైరెక్టర్ డి. సురేఖ పాల్గొని చిన్నారులకు బాలరత్న అవార్డులకు ప్రదానం చేశారు.

- తెలుగు యూనివర్సిటీ

‘ దేశ భవిష్యత్ విద్యార్థులపై ఉన్నది ’

మిర్జారాజా అలీబేగ్‌ను సన్మానిస్తున్న బాలికల సదనం సూపరింటెండెంట్ మైథిలి

కాచిగూడ, నవంబర్ 20 : దేశ భవిష్యత్ విద్యార్థులపై ఆధారపడి ఉందని, అందుకు అనుగుణంగా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెల్ అథారిటీ కార్యదర్శి పంచాక్షరి అన్నారు. బాలల దినోత్సవం వారోత్సవాలను భాగంగా చివరిరోజు బుధవారం నింబోలి అడ్డా ప్రభుత్వ బాలికల సదనం సూపరింటెండెంట్ ఎన్.మైథిలి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచక్షారి, జువైనల్ హోం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మిర్జారాజా అలీబేగ్ హాజరయ్యారు. నేటి బాలలే రేపటి పౌరులని, తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని సూచించారు. సహనం, ఓపిక, మంచి అలవాట్లను నేర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, గోపీకుమార్ జ్వాల, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో సహకారం అందించాలి

సేవా కార్యక్రమాలతో పేదలు ఆరోగ్యంగా ఉండేదుకు సహకారం అందించాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం పత్తర్‌గట్టిలోని మదీనాలోని నానక్‌రామ్ భగవాన్ దాస్ సైన్స్ కళాశాల 1983 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 40 ఏండ్ల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో న్యాయవాదులు, డాక్టర్లు, సైంటిస్టులు, వ్యాపార వేత్తలుగా ఎదిగారు. పూర్వ విద్యార్థులందరూ అమెరికా నుంచి యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సెస్ ఆధ్వర్యంలో అవార్డును పొందిన డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్‌ను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

- సుల్తాన్‌బజార్

అన్నదానం..

గోషామహల్ నియోజకవర్గం గన్‌ఫౌండ్రిలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు నిర్వహించారు. జావీద్ నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా పాల్గొని అన్న దానం చేశారు.

- అబిడ్స్

మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి

మౌలిక సౌకర్యాల కల్పన, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకి, హకీంపేట్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామని, హకీంపేట్‌లో డ్రైనేజీ, సీవరేజీ లైన్ల నిర్మాణంతో పాటు రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు.

- మెహిదీపట్నం

వీడీసీసీ రోడ్డు నిర్మాణం

ప్రజలకు అంతర్గత రోడ్లను నిర్మించి ఇవ్వడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ -12 ఇంజినీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ ఆగాపురా ఇత్తేహాద్ మైదానం వెనుక వైపు వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్ ఖాన్ పనులు పరిశీలించారు.

- మెహిదీపట్నం

కోర్టు తీర్పు ఇచ్చినా క్రమబద్ధీకరించరా..

ఒప్పంద క్రీడా శిక్షకుల సంఘం అధ్యక్షురాలు టీవీఎల్ సత్య వాణి

సుల్తాన్‌బజార్, నవంబర్ 20: నిరుద్యోగులకు అన్యాయం జరగవద్దని కేవలం పది నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గత 32 ఏళ్ళుగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న కోచ్‌లను 2002లో హై కోర్టు తీర్పు ఇచ్చినా ఎందుకు క్రమబద్ధీకరించడం లేదని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఒప్పంద క్రీడా శిక్షకుల సంఘం అధ్యక్షురాలు టీవీఎల్ సత్య వాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సాట్స్ ఒప్పంద శిక్షకుల క్రమబద్ధీకరణ విషయంలో న్యాయం చేయాలని డిసెంబర్ 1 వరకు గడువు విధిస్తూ సాట్స్ వీసీ అండ్ ఎండీకి నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుతో న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది అనే నమ్మకంతో సాట్స్ కోచ్‌ల క్రమబద్ధీకరణ విషయంలో డిసెంబర్ 15 లోగా సమస్యలు పరిష్కరిం చాలని నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు.లేని పక్షంలో భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తామని హెచ్చరించా రు. న్యాయశాఖ మీద నమ్మకంతో ముందుకు వెళ్ళాలనే ఉద్దేశ్యంతో ముందడుగు వేసి డిసెంబర్ 15 వరకు గడువు నోటీస్ ఇవ్వడం జరిగిందని అన్నారు.

విద్య,వైద్య శాఖలలో నియమ నిబంధనలకు విరుద్ధంగా తీసుకువచ్చిన జీవో 16 లోని పది విభాగాలను న్యాయశాఖ కొట్టి వేయడం ఇందుకు శుభ సూచకమని అన్నారు. గత 32 సంవత్సరాలుగా పని చేస్తున్న 28 మంది ఒప్పంద క్రీడా శిక్షకులను క్రమబద్ధీకరించమ ని 2002లోనే హై కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఎందుకు అమలుచేయలేదని ఆమె ప్రశ్నించారు. 2013లోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే లా డిపార్మెంట్ ఎంక్వయిరీ చేసి కోచ్‌ల భర్తీ అంతా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నియమ నిబంధనలకు లోబడి జరిగిందని,వారి సర్వీసులకు క్రమబద్ధీకరించడానికి ఎటువంటి అడ్డ ంకులు లేవని రిపోర్ట్ ఇచ్చిన అనంతరం కూ డా ఎందుకు క్రమబద్ధీకరించడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అద్భుతమైన క్రీడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నటువంటి వివిధ క్రీడల పాలసీలకు కోచ్‌ల సర్వీసులే మూలాధారం అని గుర్తించక పోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.

విద్యార్థి మృతి

కాచిగూడ : ఓ విద్యార్థి ఆత్యహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మోతిమార్కెట్‌కు చెందిన శివకుమార్ కుమారుడు సీహెచ్ గణేశ్(14) చాదర్‌ఘాట్‌లోని ఆర్‌జే కేడియా స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. 2020 నుంచి అపెండిక్స్ సమస్యతో బాధపడుతుండగా వైద్యం అందించారు. అయినా.. కడుపునొప్పి భరించలేక బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో గణేశ్ ఐరన్‌రాడ్‌కు చీరతో ఊరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై, క్లూస్‌టీం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం

ఉస్మానియాలో అదృశ్యమైన కిశోర్

సుల్తాన్‌బజార్ : ఉస్మానియా దవాఖానాకు వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన అప్జల్‌గంజ్ పీఎస్ పరిధిలో బుధవారం చోటు చేసుకున్నది. ఏఎస్ఐ ధర్మేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, కొత్తగూడెంనకు చెందిన ఎస్.కిశోర్ ఈ నెల 12 రాత్రి 7 గంటల సమయంలో చాతీ నొప్పితో బాధపడుతున్నందున భార్య శారదతో కలిసి ఉస్మానియా దవాఖానాకు వచ్చాడు. దవాఖానాలో వైద్య చికిత్సలు పొందుతున్నాడు. 14 న మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో భార్య వెయింటింగ్ హాల్‌లో నిద్రపోయి సాయంత్రం నాలుగున్నర ప్రాంతంలో వచ్చి చూడగా భర్త కనిపించ కపోవడంతో అత్త ఎ సరోజకు సమాచారం అందించారు. దవాఖాన పరిసరాలు, తెలిసిన వారి వద్ద వెతికినా ప్రయోజనం లేక పోవడంతో అప్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో తల్లి తన కుమారుడు కిశోర్ కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.

అదృశ్యమైన గృహిణి నాగు

కాచిగూడ : ఊరికి వెళ్లిన గృహిణి అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం చెప్పల్‌బజార్‌కుచెందిన మహేశ్ భార్య బి.నాగు మంగళవారం సాయంత్రం ఊరికి వెళ్లి వస్తానని వెళ్లింది. నాగు తిరిగి రాకపోవడంతో భర్త ఇరుగు, పొరుగు, బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త మహేశ్ బుధవారం రాత్రి కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇంట్లోంచి నాగు వెళ్లే సమయంలో లేత పింక్ కుర్తపైజమా,నీలి చున్నీ ధరించి, ఎత్తు 5.2 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీకాంత్

కాచిగూడ, : తాగుడుకు బానిపై ఓ వ్యక్తి అదృశ్యమైనాడు. కాచిగూడ ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నింబోలిఅడ్డాకు చెందిన సత్యనారాయణకు మారుడు ఎం.శ్రీకాంత్ తాగుడుకు బానిసై గత నెల 2న ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్నేహితుల ఇండ్లలో వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు ప్రదీప్ బుధవారం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఇంట్లోంచి శ్రీకాంత్ వెళ్లే సమయంలో నలుపు చొక్క, నీలి ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సోదరుని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చలో ఢిల్లీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

రవీంద్రభారతి : ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి.పి.సి.సి.ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ అన్నారు. మనువాదుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించాలని, ప్రధాని మోదీ పాలనలో దళితులపై దాడులను అరికట్టాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో చలో ఢిల్లీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. సంపత్ మాట్లాడుతూ.. టి.పి.సి.సి. ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ ప్రీతం నాయకత్వంలో అందరూ కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో జీడి రవితేజ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలిసిన ఆల

బీజేపీలో చేరిన సీనియర్ నాయకుడు ఆల పురుషోత్తంరావు గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే రాజాసింగ్ పురుషోత్తం రావుకు పార్టీ కండువా వేసి సన్మానించారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ఆల జ్ఞాపికను బహూకరించి సన్మానం చేశారు.

- అబిడ్స్

PUBLIC NOTICE

This is to inform the General Public at that my client Sri. Chavakula Ram Chandra Rao S/o Narsimha Murthy Chavakula, aged about 51 years, Occ: Business Sri Durga Prasad Rao Chavakula S/o Narsimha Murthy Chavakula, aged about 57 years, Occ: Advocate Sri Chavakula Ramakrishna Rao S/o Narsimha Murthy Chavakula , aged about 66 years, Occ: Pvt employee all are R/o 10-3-349, Near Women's Library, Vijaynagar Colony, Hyderabad T.S-500057 made an Agreement of Sale dt 20-09-2024 with Sri Jayanti Lakshmi Satyanarayana Swarup S/o Late Jayanthi Jagannadha Rao, aged about 75 years, Occupation: Company Executive R/o NO. 10-3-761/7 & 10-3-761/7/A, Vijaynagar Colony Hyderabad T.G-500057, who is the absolute owner and possessor of Property bearing independent House bearing Municipal No. 10-3-761/7 & 10-3-761/7/A (MIGH 5/3RT) admeasuring 251.52 Sq.Yards equivalent to 210.30 sq.mts situated at Vijayanagar Colony, Mallepally, Hyderabad herein after referred to as the Schedule of Property . If any member of general public has any right, title, claim or interest in respect of the said property, they are hereby called upon to furnish particulars of such claim along with copies of the documents etc., to the undersigned within a period of (7) days from the date of this Publication failing which our client shall proceed with the transaction and conclude the same and objections, if any, raised subsequently will not be entertained.

Sd/- **V.UMAPATHI SARMA**
Advocate
H.No. 10-3-311/4, Castlehills, Road No.2, V.N.C. Colony, Hyderabad, T.G.-500057